ఇబ్బందుల్లేకుండా అభివృద్ధి పనులు

ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

మియాపూర్, జనవరి 9 : జనావాసాల నడుమ భారీ నిర్మాణం నిమిత్తం తీస్తున్న సెల్లార్ గుంతకు సంబంధించి ప్రహరీ నిర్మాణం పూర్తి కాగానే రహదారి డ్రైనేజీ నిర్మాణ పనులను పూర్తి చేస్తామని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పేర్కొన్నారు. తదుపరి పనుల పరంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని గౌతమీనగర్‌లో కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్‌రావు, పట్టణ ప్రణాళికా విభాగం అధికారులు కాలనీవాసులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికంగా సెల్లార్ గుంత తవ్వకంతో దెబ్బతిన్న రోడ్డు, డ్రైనేజీ ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. గౌతమీనగర్‌లో రహదారిని డ్రైనేజీని త్వరలో పునరుద్ధరిస్తామన్నారు. కాలనీ అభివృద్ధికి తన పూర్తి తోడ్పాటును అందిస్తానని, రహదారులు, డ్రైనేజీ, విద్యుత్, తాగునీటి పరమైన మౌలిక వసతులను మరింతగా పెంపొందిస్తామని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ సుష్మిత, టీపీఎస్ సోమేశ్, మహదేవ్, పార్టీ నేతలు పాల్గొన్నారు.

సెల్లార్ గుంత వద్ద టౌన్‌ప్లానింగ్ అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

– హైదర్‌నగర్ డివిజన్ హెచ్ఎంటీ శాతవాహన నగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలండర్‌ను కాలనీ సంఘం ప్రతినిధులతో కలసి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ మంగళవారం తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గాంధీకి శుభాకాంక్షల వెల్లువ

మాదాపూర్, జనవరి 9: హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని హుడా కాలనీలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మిద్దెల మల్లారెడ్డి, మనోహర్ గౌడ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ అభినందన సభలో మంగళవారం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. అత్యధిక మెజార్టీతో గెలిపించిన హుడా కాలనీవాసులకు కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు మిద్దెల మల్లారెడ్డి ఎమ్మెల్యే గాంధీకి పూలగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం హుడా కాలనీలోని అమ్మవారిని దర్శించుకొని ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దాత్రిగౌడ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే గాంధీని సత్కరించిన హుడా కాలనీ వాసులు



వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వివేకానంద్, మేయర్ నీలాగోపాల్‌రెడ్డి తదితరులు

అమ్మవారి ఆరాధనతో మానసిక ప్రశాంతత

కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

దుండిగల్/జీడిమెట్ల, జనవరి 9 : అమ్మవారి ఆరాధనతో మానసిక, శారీరక స్వాంతన చేకూరడంతో పాటు అష్ట ఐశ్వర్యాలు సిద్ధిస్థాయని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, బాచుపల్లిలోని శ్రీసప్తమాతృక దేవస్థానంలో కాసాని కుటుంబసభ్యులు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన సప్తమాతృకరాధమ్మదేవి(పుష్కరకుంభాభిషేక సహిత) శతఛండీ యాగ పూర్ణాక పుష్కరకుంబాభిషేక వేడుకల్లో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే వివేకానంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వారు మాట్లాడుతూ.. దుష్టశిక్షణ, శిష్టరక్షణ కోసం అమ్మవారు ఒక్కొక్క అవతారంలో దర్శనమిస్తుంటారని తెలిపారు. అమ్మవారి కరునాకటాక్షంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని అభిలాషించారు. వేడుకల్లో మాజీ ఎమ్మెల్సీ, సీనియర్ బీఆర్ఎస్ నాయకులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, యువనాయకులు కాసాని వీరేశ్‌ముదిరాజ్, కార్పొరేటర్లు కాసాని సుధాకర్‌ముదిరాజ్, కొలన్ వీరేందర్‌రెడ్డి, బాలాజీనాయక్, సుజాత, మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మూడో రోజు ఎమ్మెల్యే కృతజ్ఞత యాత్ర

జీడిమెట్ల :కుత్బుల్లాపూర్ హాట్రిక్ ఎమ్మెల్యేగా కె.పి.వివేకానంద్ సాధించినందుకు తనను గెలిపించిన ఓటర్లకు కృతజ్ఞతలు తెలుపుతూ చేపట్టిన కృతజ్ఞత యాత్ర మంగళవారం మూడో రోజుకు చేరుకుంది. చింతల్ డివిజన్ ఎన్ఎల్ బీనగర్ వద్ద ప్రారంభమై యాత్ర పద్మశాలినగర్, వివేకానందనగర్, శ్రీనివాస్‌నగర్ మీదుగా కొనసాగింది. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అత్యధిక మెజార్టీతో తనను గెలిపించినందుకు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మహ్మద్‌రఫీ, మాజీ కౌన్సిలర్ కిషన్ రావు, మక్సూద్ అలీ, కె.పి.వెంకటేశ్‌గౌడ్‌తో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కె.పి వివేకానంద్‌ను పూలమాలతో సన్మానిస్తున్న స్థానిక ప్రజలు

అలరించిన నృత్య ప్రదర్శనలు

నృత్య ప్రదర్శనలతో అలరిస్తున్న కళాకారులు

మాదాపూర్, జనవరి 9: సంక్రాంతి పండగను పురస్కరించుకొని మాదాపూర్‌లోని శిల్పారామంలో ఏర్పాటు చేసిన హస్తకళా ఉత్పత్తులు నగరవాసులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ నేపథ్యంలో మంగళవారం పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఇందులో భరతనాట్యం, కూచిపూడి నృత్య ప్రదర్శనలు చూపరులను అలరించాయి. భరత నాట్య ప్రదర్శనలో భాగంగా పుష్పాంజలి, గణేశా స్తుతి, అలరిపు, జతిస్వరం, అయిగిరి నందిని, భోశంభో, బ్రహ్మమొక్కటే వంటి సంకీర్తనలకు కళాకారులు నృత్య ప్రదర్శనలు చేయగా కూచిపూడి నృత్య ప్రదర్శనలో శ్రీ విజ్ఞరాజం భజే, పుష్పాంజలి, నమశ్శివాయతే, జాలరులు కురియగా, శివాష్టకం, మరకత మణి మాయ వంటి సంకీర్తనలను కళాకారులు శ్రీ కృతి, రిథిమా, యశస్విని, ద్రువి, మోక్ష, మేఘన, శివ నృత్య ప్రదర్శనలు చేసి మంత్రముగ్ధులను చేశారు.

లిప్టుగుంతలో గుర్తుతెలియని

మహిళ మృతదేహం లభ్యం

కుత్బుల్లాపూర్,జనవరి9: నిర్మాణ దశలో ఉన్న బహుళ అంతస్తుల భవనం సమీపంలో లిఫ్ట్ కోసం తవ్విన గుంతలో గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యమైన సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం వెలుగులోకి వచ్చింది. ఎస్ఐ రాంనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. కొంపల్లి జయభేరి సమీపంలో ఎన్‌హెచ్-44 జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న ఓ బహుళ అంతస్తుల భవనం కోసం తవ్విన లిఫ్ట్ గుంతలో గుర్తు తెలియని మహిళ మృతదేహం పడిఉందని భవన నిర్మాణ యజమాని శ్రీధర్ పోలీసులకు సమాచారం ఇచ్చాడు. మృతదేహాన్ని పోలీసులు గాంధీ ఆస్పత్రికి తరలించారు. మృతురాలు దాదాపు 40 నుంచి 45 ఏండ్ల మధ్య ఉంటుందని, నలుపురంగులో ఉందని తెలిపారు. భవన నిర్మాణ పనులు ఇటీవల జరగకపోవడంతో కేవలం వాచ్‌మెన్ ఒక్కడే పగటి సమయంలో ఉంటాడని, మృతురాలు సోమవారం రాత్రి సమయంలో గుంతలో పడి ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు.

కొండాపూర్‌లో జీరో పాజిటివ్ కేసులు

శేరిలింగంపల్లి, జనవరి 9: కొండాపూర్ జిల్లా దవాఖానలో మంగళవారం 19 మందికి కొవిడ్ పరీక్షలు ర్యాపిడ్ యాంటిజెన్ 17 మందికి, ఆర్‌టీపీసీఆర్ ఇద్దరికి నిర్వహించినట్లు హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ అనురాగిని రెడ్డి తెలిపారు. ఎవరికి పాజిటివ్ రాలేదని ఆమె పేర్కొన్నారు. అనారోగ్య సమస్యలతో వచ్చిన 1280 మందికి సాధారణ ల్యాబ్ పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు.

డీఎస్ఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

జేఎన్‌టీయూహెచ్ వర్సిటీలో డిప్లామా స్టూడెంట్స్ ఫెడరేషన్ (డీఎస్ఎఫ్) నూతన సంవత్సరం క్యాలెండర్‌ను వర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ కట్టా నర్సింహారెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీఎస్ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎర్రవల్లి జగన్, అభిషేక్, ప్రదీప్, శ్యాం, అఖిలసోను తదితరులున్నారు.

– కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 9

బాలానగర్ రెడ్డి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

బాలానగర్, జనవరి 9 : బాలానగర్ రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. మంగళవారం సామ్రాట్ ప్రెసిడెన్సీహాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి, బాలాజీనగర్ మాజీ కార్పొరేటర్ కావ్యరెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో బాలానగర్ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కె. ఉపేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకట్‌రెడ్డి, కోశాధికారి వెంకట్ రెడ్డి, సలహాదారులు వై నర్సిరెడ్డి, మాజీ అధ్యక్షుడు రమేశ్‌రెడ్డి, ఏ. వెంకట్‌రెడ్డి, బీ. కృష్ణారెడ్డి, వాకిటి రాంరెడ్డి, కలువల సురేందర్‌రెడ్డి, పటోళ్ల నాగిరెడ్డి, సులోచనరెడ్డి పాల్గొన్నారు.

సదాశివ స్కూల్ 12వ వార్షికోత్సవం

సదాశివ ఇంటర్నేషనల్ స్కూలు 12వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. మంగళవారం స్కూల్ చైర్మన్ శివకుమార్, కరస్పాండెంట్ రమాదేవిలు నిర్వహించిన వేడుకలకు డివిజన్ కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

– బాలానగర్, జనవరి 9

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

అల్లాపూర్,జనవరి9: నీలిమ ఆస్పత్రిలో మంగళవారం నిర్వహించిన గర్భిణుల ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. అధిక సంఖ్యలో గర్భిణులు హాజరై వైద్యసేవలు పొందారు. ఈ సందర్భంగా ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ నీలిమ శ్రీనివాస్ మాట్లాడుతూ.. గర్భిణుల కోసం ప్రతినెల 9వ తేదిన నీలిమ-9 పేరుతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ముమ్మరంగా దరఖాస్తుల ఆన్‌లైన్

ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియ చందానగర్ సర్కిల్‌లో ముమ్మరంగా కొనసాగుతున్నది. సర్కిల్ పరిధిలోని అంబేద్కర్ కల్యాణ మంటపంతో పాటు, ఎల్‌సీఎఫ్‌లో 120 మంది వరకు ఆపరేటర్లు పని చేస్తున్నారు. దరఖాస్తుల ఆన్‌లైన్‌ను వేగవంతం చేయాలని జడ్సీ స్నేహ శబరీష్ ఆదేశించిన నేపథ్యంలో సర్కిల్ డీసీ వంశీకృష్ణ నేతృత్వంలో తగు ఆపరేటర్లను ఏర్పాటు చేసుకున్నారు. రెండు షిఫ్టులలో దరఖాస్తులను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తున్నారు. తొలిరోజు సాంకేతిక సమస్య రాగా.. ఉన్నత స్థాయిలో పరిష్కరించటంతో.. మంగళవారం వేగం పుంజుకున్నది. గడువులోగా దరఖాస్తుల ఆన్‌లైన్‌ను పూర్తి చేస్తామని డీసీ తెలిపారు.

– మియాపూర్, జనవరి 9

అభయహస్తం దరఖాస్తుల కంప్యూటరీకరణ

కేపీహెచ్‌బీ కాలనీలోని ఓ సెంటర్‌లో దరఖాస్తులను కంప్యూటరీకరణ చేస్తున్న ప్రైవేట్ ఏజెన్సీ సభ్యులు

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 9 : కూకట్‌పల్లి మూసాపేట సర్కిళ్ల పరిధిలో అభయహస్తం దరఖాస్తుల కంప్యూటరీకరణ ప్రక్రియ ప్రారంభమైంది. ప్రజా పాలనలో జంట సర్కిళ్ల పరిధిలో 1,58,181 దరఖాస్తులు వచ్చాయి. కూకట్‌పల్లి సర్కిళ్ల పరిధిలో 92,066 దరఖాస్తులు రాగా.. అభయహస్తం కోసం 72,773, ఇతర దరఖాస్తులు 19,333 ఉన్నాయి. అలాగే మూసాపేట సర్కిల్ పరిధిలో 76,115 దరఖాస్తులు రాగా.. అభయహస్తం కోసం 62,637, ఇతర దరఖాస్తులు 13,478 వచ్చాయి. ఈ దరఖాస్తులన్నింటినీ సర్కిల్ కార్యాలయాలలో భద్రపర్చిన అధికారులు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కంప్యూటరీకరణ ప్రక్రియను చేపట్టారు. దీనిలో భాగంగా జంట సర్కిళ్ల పరిధిలో ప్రైవేట్ ఏజెన్సీ, జీహెచ్ ఎంసీ సిబ్బంది సహకారంతో 9 కేంద్రాలలో వచ్చిన దరఖాస్తులలోని సమాచారాన్ని కంప్యూటర్‌లో నిక్షిప్తం చేస్తున్నారు. ఇప్పటి వరకు రెండు సర్కిళ్లలో కలిపి 15 వేలకు పైగా దరఖాస్తులు కంప్యూటరీకరణ జరిగిందన్నారు. ఈనెల 17వ తేదీలోగా వచ్చిన దరఖాస్తులన్నింటినీ కంప్యూటరీకరణ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు.

నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ

మియాపూర్, జనవరి 9 : ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని హెచ్ఎంటీ శాతవాహన నగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం క్యాలెండర్‌ను కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్ మంగళవారం ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో సంఘం ప్రతినిధులు శ్రీనివాస్‌రావు, సీతారాముడు, యాదిరెడ్డి, మదన్‌మోహన్, వెంకట్రామిరెడ్డి, అందె నర్సింహ, కాశీనాథ్, ప్రకాశ్, వెంకటరావు, హన్మంతరాజు, రామనాథం, సత్యనారాయణ, బాబూరావు, కోటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

పక్కా ప్రణాళికలతో నగరాభివృద్ధికి కృషి

మాట్లాడుతున్న జగదీశ్వర్‌గౌడ్

మాదాపూర్, జనవరి 9: రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ నగరాన్ని పక్కా ప్రణాళికలతో అభివృద్ధి చేసి ముందుకు నడిపేందుకు కృషి చేస్తున్నదని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వి. జగదీశ్వర్ గౌడ్ అన్నారు. హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని జనప్రియనగర్ ఫేజ్2 లో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో స్థానిక ప్రజలతో కలిసి కాలనీలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగేశ్వరరావు, బాలింగ్ యాదగిరి గౌడ్, నరేందర్ గౌడ్, సంగారెడ్డి, సాంబశివరావు, సత్యనారాయణ, ఉమా మహేశ్వరరావు, అశోక్, కొండల్ రావు, అంజయ్య తదితరులు ఉన్నారు.

అయోధ్యశ్రీరాముడి అక్షింతలు ఇంటింటికీ పంపిణీ

కేపీహెచ్‌బీ కాలనీలో అయోధ్య రాముడి అక్షింతల పంపిణీలో కట్టా నరసింగరావు

దుండిగల్,జనవరి9: శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 30వ డివిజన్ జర్నలిస్ట్ కాలనీలో ఇంటింటికీ శ్రీరాముడి అక్షింతల వితరణ కార్యక్రమం వైభవంగా జరిగింది. కాలనీవీధుల్లో అక్షింతలతో కూడిన కలశాన్ని ఊరేగిస్తూ అక్షింతలను అందజేశారు. కార్యక్రమంలో జర్నలిస్ట్ కాలనీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం. లాలయ్య, జగదీశ్ గుప్త, మారుతీకుమార్, మహేశ్, మల్లికార్జున్, రాముయాదవ్, గోవిందరావు, రమేశ్, శ్రీనివాస్, సుధాకర్‌రెడ్డి, దాలినాయుడు, విశ్వహిందూపరిషత్ సభ్యురాలు వాణి పాలొ న్నారు.

కేపీహెచ్‌బీ కాలనీలో...

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 9 : అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్రం ట్రస్ట్ ఆదేశాల మేరకు వేంకటేశ్వర బస్తీ ఆధ్వర్యంలో కేపీహెచ్‌బీ కాలనీ 3వ ఫేజ్‌లో ఇంటింటికీ తిరుగుతూ అయోధ్య రాముడి అక్షింతలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ హిందూ సేవా సమితి అధ్యక్షుడు కట్టా నరసింగరావు, సత్తిరాజు, మహేశ్, శంకర్, వరలక్ష్మి, బాలనాగేంద్రకుమార్, తిరుపతిరావు, దుర్గ, శాంత, రేణుక, నాగలక్ష్మి తదితరులున్నారు.

ఇంటింటికీ అక్షింతలు పంపిణీ చేస్తున్న కాలనీవాసులు

అల్లాపూర్‌లో..

అల్లాపూర్, జనవరి 9: అయోధ్య రామ మందిరం దేశ ప్రజల స్ఫూర్తి కేంద్రమని సీహెచ్ వంశీప్రసాద్ అన్నారు. అయోధ్యరాముని అక్షింతల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం అల్లాపూర్ డివిజన్ పరిధిలోని పర్వత్‌నగర్ లో ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సి.సుంకన్న, శంకర్ గంగపుత్ర, లక్ష్మినారాయణ, బొంగు శ్రీను, శివ, రాజు, సుబ్రహ్మణ్యం, సి.రాము పాల్గొన్నారు.

రోడ్డుపై మురుగు పరుగు

ఇబ్బందుల్లో స్థానికులు

జీడిమెట్ల,జనవరి9: సుభాష్‌నగర్ డివిజన్ పరిధి సూరారం కాలనీలోని మొదటి ఓంజెండా వద్ద రోడ్డుపై మురుగునీరు పారుతుండడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వారం రోజులుగా భూగర్భ డ్రైనేజీ మ్యాన్‌హోళ్ల నుంచి మురుగునీరు బయటకు వస్తుండటంతో వెదజల్లే దుర్వాసన వలన స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. ఈ విషయంపై వాటర్ వర్క్ విభాగం అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికైనా జలమండలి అధికారులు వెంటనే స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూరారం కాలనీవాసులు కోరుతున్నారు.

సమస్య పరిష్కరిస్తాం : వాటర్‌వర్క్ మేనేజర్

సూరారం కాలనీలో రోడ్డుపై పారుతున్న మురుగునీరు విషయంపై వాటర్ వర్క్ జీడిమెట్ల సెక్షన్ మేనేజర్ రాజు దృష్టికి తీసుకురాగా తమ సిబ్బందిని అక్కడికి పంపించి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

సూరారంకాలనీ మొదటి హోంజెండా వద్ద రోడ్డుపై పారుతున్న మురుగునీరు

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మాదాపూర్, జనవరి 9: మదీనగూడలోని పలు ప్రాంతాల్లో తాత్కాలికంగా విద్యుత్‌కు అంతరాయం కలగనున్నట్లు ఎలక్ట్రికల్ ఏఈ రాజేందర్ తెలిపారు. 11 కేవీ ఆర్‌టీసీ కాలనీ ఫీడర్ పరిధిలోని ల్యాండ్ మార్క్ రెసిడెన్సీ, ఆర్‌టీసీ కాలనీ, జెనిసిస్ స్కూల్, తులసీ రాంఛాంబర్స్ ప్రాంతాల్లో ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 1 వరకు, మదీనాగూడ 11 కేవీ ఫీడర్ పరిధిలో కల్కి హైట్స్, రామకృష్ణనగర్, కలాం అంజిరెడ్డి స్కూల్, పైప్‌లైన్ రోడ్డు, యశోద పరల్, మదీనాగూడ మసీద్, నైమిషా అపార్ట్‌మెంట్స్ ప్రాంతాల్లో మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5 వరకు విద్యుత్ ఉండదు.

మియాపూర్‌లో..

మియాపూర్ : శంషీగూడ సబ్ స్టేషన్ వార్షిక నిర్వహణ నిమిత్తం ఆర్‌పీకాలనీ, పాపారాయుడునగర్, దీనబంధు కాలనీ, హనుమాన్‌నగర్, సాయిబాబానగర్, పాపిరెడ్డినగర్ ప్రాంతాల్లో బుధవారం ఉదయం 10-2 గంటల వరకు, 11 కేవీ పాపారాయుడు నగర్ ఫీడర్ పరిధిలో పాపారాయుడు నగర్, రామారావునగర్, వైష్ణవినగర్, సాయిబాబా నగర్, ఎన్విరాన్‌మెంటల్ కాలనీ ప్రాంతాలలో 10- 2 గంటల వరకు, 11 కేవీ పాపిరెడ్డి నగర్ ఫీడర్ పరిధిలో ప్రగతీ నగర్, పాపిరెడ్డి నగర్, హనుమాన్ నగర్ ప్రాంతాల్లో మధ్యాహ్నం 2.30-5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపేస్తున్నట్లు ఆల్విన్ కాలనీ ఏఈ సరత్‌బాబు తెలిపారు.

దుండిగల్‌లో...

దుండిగల్, జనవరి 9: రోడ్డు విస్తరణ పనులతో తలెత్తిన సాంకేతిక సమస్యల కారణంగా 33/11 బౌరంపేట్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలుప్రాంతాల్లో బుధవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 వరకు కరెంట్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ, సాయికిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఫలితంగా సబ్‌స్టేషన్ పరిధిలోని శంభీపూర్, మహేశ్వరం, ప్రణీత్‌బ్లూమ్స్, ప్రణీత్ మిడోస్, ల్యాండ్ మార్క్-1, 2, కీర్తిహోమ్స్, ఎస్ఆర్‌కే, సుకృతివిల్లాలతో పాటు బౌరంపేట్ విలేజ్‌లోని కొన్ని ప్రాంతాల్లో కరెంట్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

డీ.పోచంపల్లి సబ్‌స్టేషన్-1, పరిధిలో..

33/11కేవీ, డీ.పోచంపల్లి-1 సబ్‌స్టేషన్ పరిధిలోని వజ్రావిల్లాస్, ల్యాండ్ మార్క్-3, సారేగూడెం ప్రాంతాల్లో ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం12:30 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలివేస్తున్నట్లు ఏఈ సాయికిరణ్ తెలిపారు.

ఊరెళ్తున్నారా.. జరభద్రం

మూసాపేట, జనవరి9: సంక్రాంతి పండగకు ఊర్లకు వెళ్లే వారు స్థానిక పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇచ్చినట్లయితే సంబంధిత కాలనీలలో గస్తీని మరింత పెంచుతామని కూకట్‌పల్లి సీఐ కృష్ణమోహన్ తెలిపారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పండగకు ఊర్లకు వెళ్లే ప్రజలు బంగారు ఆభరణాలు, విలువైన వస్తువులు, అధిక మొత్తంలో నగదు ఇంటిలో వదిలి వెళ్లకుండా వాటిని బ్యాంకు లాకర్లలో దాచుకోవాలని సూచించారు. కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజల భద్రత కోసం పటిష్ట చర్యలు చేపట్టామని సీఐ కృష్ణమోహన్ తెలిపారు.

పండక్కి ఊరెళ్తే.. ముందు జాగ్రత్తలు తీసుకోండి

ఏసీపీ శివభాస్కర్

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 9 : సంక్రాంతి పండుగకు ఊరెళ్తే ఇంట్లో దొంగతనం జరుగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కూకట్‌పల్లి ఏసీపీ శివభాస్కర్ అన్నారు. మంగళవారం కేపీహెచ్‌బీ కాలనీ పోలీస్ స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ.. పండక్కి ఊరెళ్లినప్పుడు విలువైన బంగారం, వెండి ఆభరణాలు, డబ్బులను బ్యాంకు లాకర్లలో భద్రపర్చుకోవాలని కోరారు. ఇంటి పరిసరాల్లో సెక్యూరిటీ అలారం లేదా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని.. సెంట్రల్ లాక్ సిస్టమ్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. నమ్మకమైన వాచ్‌మన్‌లను, సెక్యూరిటీ గార్డులను నియమించుకోవాలన్నారు. ఇంటి పరిసరాల్లో అపరిచితులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారమివ్వాలని కోరారు. కేపీహెచ్‌బీ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలోని వారు 100 లేదా 8331011965, 9490617124 నంబర్లకు ఫోన్ చేయాలని కోరారు. కార్యక్రమంలో సీఐ వెంకన్న, డీఐ రాజేందర్‌గౌడ్ తదితరులున్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీ శివభాస్కర్

ఆల్విన్ కాలనీ డివిజన్ మహంకాళీనగర్‌లో నాలాను ఆక్రమించి నిర్మాణం చేసేందుకు యత్నిస్తున్నారు. ఏకంగా నాలా పైకప్పులు వేసి ఏర్పడిన స్థలాన్ని కాజేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇక్కడి ఎల్లమ్మబండ, శిల్పా బృందావన్ ప్రాంతాల నుంచి ఎల్లమ్మ

నాలాపై స్లాబులు.. ఆక్రమణకు యత్నం

చెరువుకు వచ్చే వరద నీరు, మురుగు నీటి కాల్వను .. మహంకాళీ నగర్ కల్వర్టు వద్ద పై కప్పులు వేసి మూసేశారు. కాలనీల నుంచి ఎల్లమ్మ చెరువుకు అనుసంధానంగా ఈ నాలా ఇప్పటికే ఆక్రమణలతో కుంచించుకుపోయింది. తాజాగా ఈ నిర్మాణంతో నాలా మరింత ఇరుకై వరద నీరు రహదారులపైకి చేరి ముంపునకు దారి తీసే అవకాశం ఉన్నది. ఇప్పటికే ఈ ప్రాంతం లో కొన్ని నిర్మాణాలు సైతం వెలిశాయి. గతం లో ఇదే ప్రాంతంలో వెలిసిన నిర్మాణాలను అధికారులు తొలగించినప్పటికీ.. మళ్లీ పునర్నిర్మాణ మవుతు